విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 4 జులై 2024 | 8 పేజీలు

నూతన కలెక్టర్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి కలెక్టర్‌గా నియమితులైన డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌కు బుధవారం రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ధ్యానచంద్, శ్రీకాళహస్తి ఆర్‌డీఓ రవి శంకర్‌రెడ్డి, జిల్లా ఉన్నతాధికారులు ఘనంగా స్వాగతం పలికారు. గురువారం ఉదయం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న అనంతరం కలెక్టర్ బాధ్యతలు స్వీకరించనున్నారు.

ఉపాధి అవకాశాలు కల్పించండి

– కేంద్ర మంత్రికి విన్నవించిన చిత్తూరు ఎంపీ

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లాలో చిన్న మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు పెంచే విధంగా చొరవ చూపాలని కేంద్ర మంత్రి జితిన్ రామ్ మంజీయా కు చిత్తూరు ఎంపీ దగ్గు మ ళ్ళ ప్రసాదరావు విన్నవించారు. బుధవారం ఢిల్లీలో చిత్తూరు ఎంపీ కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లాలో పరిశ్రమల స్థాపన పరిస్థితులు తదితర అనేక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో యువతకు ఉపాధి అవకాశాలు కరువయ్యాయని, తద్వారా ఉపాధి కోసం పక్క రాష్ట్రాలకు నిరుద్యోగ యువత తరలి వెళ్తున్నారని మంత్రికి ఎంపీ సూచించారు. చిత్తూరు జిల్లా తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలకు సరిహద్దులో ఉండడంతో పాటు పలు పరిశ్రమలు ఏర్పాటుకు అనువైన వాతావరణ పరిస్థితులు ఉన్న నేపథ్యంలో చిన్న మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే అనేకమంది యువతకు ఉద్యోగ అవకాశాలు తగ్గడంతో పాటు ప్రత్యక్షంగా పరోక్షంగా అనేకమందికి ఉపాధి దక్కుతుందని విన్నవించారు. ఇందుకు సహకరించి కేంద్ర సహకారంతో పలు పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలని మంత్రికి తెలియజే శారు.

2

సీఎం కుప్పం పర్యటనలో అందిన అర్జీలను

త్వరగా పరిష్కరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : .రాష్ట్ర ముఖ్యమంత్రి కుప్పం పర్యటనలో భాగంగా అందిన అర్జీల పరిష్కారం పై త్వరితగతిన చర్యలు చేపట్టా లని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత శాఖల జిల్లా అధికా రులను ఆదేశించారు.బుధవారం సాయంత్రం జిల్లా సచివాల యంలోని సమావేశ మందిరం నందు వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశమై అర్జీల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు తో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూన్ 25,26వ తేదీల్లో కుప్పం పర్యటనలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో అందిన 1140 అర్జీల పరిష్కారం పై సంబంధిత శాఖలు అర్జీల వారీగా క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక ను సిద్ధం చేయాలన్నారు. అర్జీలలో పరిష్కరించ దగ్గవి వెంటనే పరిష్కరించాలని సర్వీస్ కు సంబంధించిన అంశాలు, ఆర్థిక సంబంధమైన అర్జీలకు సంబంధించిఉన్నతాధికారులకు నివేదికను పంపాలన్నారు.

2

పుత్తూరు ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం

– బిడ్డ జన్మించిన 24 గంటల్లోపే మృతి

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి తేటతెల్లమైంది. బిడ్డ జన్మించిన 24 గంటలలోపే మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కార్వేటినగరం మండలం ద్వారకానగరం గ్రామానికి చెందిన పూర్ణిమ ప్రసవం నిమిత్తం సోమవారం పుత్తూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో చేరింది. అదే రోజు రాత్రి 10:30 గంటలకు మగ బిడ్డకు జన్మనిచ్చింది. అయితే పుట్టిన బిడ్డ 24 గంటలు గడవక ముందే మృతిచెందింది. దీనికి కారణం వైద్యుల నిర్లక్ష్యమేనంటూ సదరు కుటుంబ సభ్యులు ఆరోపిం చారు. ఈ విషయాన్ని చిత్తూరు జిల్లా వైద్యాధికారి శ్రీహరి, తిరుపతి జిల్లా ఆర్‌డీఓ నిశాంత్‌రెడ్డి, డిసిహెచ్ఓ మురళి కృష్ణ, కార్వేటినగరం తహసీల్దార్ పుష్పకుమారి లకు తెలియజేయగా విచారణ చేపట్టి బాధ్యు లపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం పూర్ణిమ దంపతులు స్థానిక ఎమ్మెల్యే గాలిభాను ప్రకాష్, జీడీ నెల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యే థామస్‌లకు ఫోన్ ద్వారా జరిగిన అన్యాయాన్ని

2

తిరుమలలో దళారీల

ఏరివేతను ప్రారంభించండి

– టీటీడీ ఈవో శ్యామలరావు

విశాలాంధ్ర – తిరుమల :తిరుమల శ్రీవారి భక్తుల ను మోసగిస్తున్న దళారులను కనిపెట్టి ఎప్పటికప్పుడు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేవిధంగా ప్రణాళికలు ప్రారంభించాలని టీటీడీ ఈవో జె.శ్యామలరావు జిల్లా ఎస్పీని కోరారు. తిరుపతి టీటీడీ పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో బుధవారం ఉదయం జిల్లా పోలీస్, టీటీడీ నిఘా మరియు భద్రత విభాగం అధికారులతో ఈవో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే వేలాది మంది భక్తులకు అవసరమైన వసతి, దర్శనం, ఆర్జితసేవ టికెట్లకు సంబంధించి భక్తులను మోసగిస్తున్న అనేకమంది దళారులను ఉపేక్షించరాదన్నారు. వారిపై వెంట వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సివిఎస్ఓ వివరించిన ఆవశ్యకత మేరకు తిరుమలలో ఐటి అనుబంధంగా ఉన్న కేసులను సత్వరం పరిష్కరించేందుకు సైబర్ క్రైమ్ టీం ఏర్పాటు పరిశీలించవలసిందిగా సంబంధిత అధికారులకు ఈవో సూచించారు.అంతకుముందు పోలీస్ విభాగం వారు తిరుమలలో దర్శన దళారులకు సంబంధించి, ఆన్లైన్ ద్వారా,

2లో

ఐదేళ్లుగా జిల్లాలో అభివృద్ధి శూన్యం

– జడ్పీ స్థాయి సంఘ సమావేశంలో టిడిపి ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లాలో గత ఐదు సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని టిడిపి ఎమ్మెల్యేలు ధ్వజమెత్తారు. బుధవారం జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు అధ్యక్షతన జిల్లా స్థాయి సంఘ సమావేశం జరిగాయి. ఈ సమావేశాలకు తొలిసారిగా ఎన్నికైన టిడిపి ఎమ్మెల్యేలైన నాని, గురుజాల జగన్మోహన్, మురళీమోహన్ ,థామస్ లు హాజరై తోటి జడ్పిటిసి లకు పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడు తూ గత ఐదు సంవత్సరాలుగా జిల్లాలో ఎలాంటి అభివృద్ధి నేర్చుకోలేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

2

ఉపాధి అవకాశాలు కల్పించండి

(మొదటి పేజీ తరువాయి) అలాగే చిత్తూరు జిల్లాలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలోని లెదర్ ఫ్యాక్టరీ ఏర్పాటితోపాటు, నగిరి నియోజకవర్గంలో టెక్స్టైల్ పార్క్ కుప్పం పలమనేరు ప్రాంతాల్లో గుజ్జు పరిశ్రమలు కోల్డ్ స్టోరేజీల నిర్మాణాలకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. వీటి ద్వారా అనేకమంది జీవనస్థితిగతులు మారే అవకాశం ఉందని , జిల్లాలో పరిశ్రమ స్థాపనకు పెద్దపీట వేసే విధంగా సహకరించాలని ఈ సంద ర్భంగా కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేశారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పంది ంచి ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపితే పరిశ్రమల స్థాపనకు కృషిచేస్తామని కేంద్రమంత్రి హామీఇచ్చినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు తెలిపారు.

ఏరివేతను ప్రారంభించండి

(మొదటి పేజీ తరువాయి) డిప్ సిస్టం ద్వారా, రిజిస్ట్రేషన్ చేసుకున్న కేసులు, దొంగతనం కేసులు, మద్యపానం, నకిలీ వెబ్సైట్లు, తదితర అంశాలకు సంబంధించిన కేసులు ఏఏ దశల్లో ఉన్నాయో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఈవో మాట్లాడుతూ మరో వారంలోపు ఈ కేసుల్లో ఉన్న దళారులకు చట్టపరంగా తగు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీస్ అధికారులను కోరారు. అంతేకాకుండా ఇటువంటి కేసుల సత్వర పరిష్కారం కోసం టీటీడీ విజిలెన్స్, పోలీస్ విభాగాలు తరచూ సమావేశం కావాలన్నారు. ఈ సమావేశంలో తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, టీటీడీ జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సివి అండ్ ఎస్ఓ నరసింహ కిషోర్, తిరుమల అదనపు ఎస్పీ విమల కుమారి, డిఎస్పి శ్రీనివాస ఆచారి, టీటీడీ విజివో (విజిలెన్స్) గిరిధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో అభివృద్ధి శూన్యం

(మొదటి పేజీ తరువాయి) పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ ఇరిగేషన్ పరంగా ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపించారు. చంద్రగిరి ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ నియోజవర్గంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని దీనికి పరిష్కార మార్గం చూపాలన్నారు. గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే థామస్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని, నిత్యం వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటు లోఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలను జిల్లా పరిషత్ చైర్మన్ తో పాటు పలువురు జడ్పిటిసిలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో గ్లోరియా పలువురు జిల్లా స్థాయి అధికారులు జడ్పిటిసిలు పాల్గొన్నారు.

త్వరగా పరిష్కరించాలి: కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి) ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా అందిన అర్జీలు అన్నింటిని ఆన్లైన్లో పొందుపరచాలని ఆధార్ నెంబరు మొబైల్ నెంబర్ లేని వారి వివరాలను సేకరించి ఆన్లైన్లో పొందుపరిచేందుకు చర్యలు చేపట్టాలన్నారు.ప్రతి శాఖ వారీగా వారికి అందిన అర్జీలలో అర్జీకి సంబంధించిన పూర్తి వివరాల ను పరిశీలించి అర్థ వంతంగా పరిష్కరించాలన్నారు. మరో 10 రోజుల తర్వాత ఇదే అంశంపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ ఎన్ రాజశేఖర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి) తెలియజేసుకున్నారు. తగిన న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం వైపు నుంచి చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. చుట్టుపక్కల పది మండలాల నుండి సామాజిక ఆరోగ్య కేంద్రానికి రోగులు, గర్భిణీ స్త్రీలు ఎంతో నమ్మకంతో వైద్యం కోసం వస్తూ ఉంటారు. విశ్వాసాన్ని కాపాడాల్సిన ప్రభుత్వ డాక్టర్లు నిర్లక్ష్యం ప్రదర్శించటంతో ప్రాణాలు కోల్పోతూ నిత్యం స్థానికులు ఇబ్బందులు పాలవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి సమస్యల పైన గట్టి చర్యలు తీసుకుని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పలువురు కోరుతున్నారు. భవిష్యత్తులోనైనా ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండాలని, ప్రాణ రక్షణ కోసం రోగుల మెరుగైన వైద్యం కోసం వైద్యాధికారులు సిబ్బంది జాగ్రత్త పడాలని ప్రజా సంఘాలు, స్థానికులు హెచ్చరించారు. లేనిపక్షంలో ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

జడ్పీ స్థాయి సంఘ సయావేశంలో టీడీపీ జడ్పీటీసీలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: చిత్తూరు జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశంలో తెలుగుదేశం జడ్పీటీసీలు కాపిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి (శ్రీకాళహస్తి), కావేరి తిరుమలయ్య (ఏర్పేడు), ఏ.అర్చనాదేవి (తొట్టంబేడు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తమ మండలాలకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. తమ మండలాల అభివృద్ధికి సహకరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

భవిష్యత్తులో ప్లాస్టిక్ వాడకాన్ని

పూర్తిగా నిర్మూలించాలి

– అంతర్జాతీయ ప్లాస్టిక్ రహిత దినోత్సవంలో వెంకట కృష్ణయ్య

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : ప్లాస్టిక్ వలన అనేక అర్థాలు వస్తాయని, కావున భవిష్యత్తులో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాలని ప్రధాన ఉపాధ్యాయులు వెంకట కృష్ణయ్య కోరారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవంను ప్రజాప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో కెవిబిపురం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భవిష్యత్ తరాలకు ప్లాస్టిక్ రైతు సమాజాన్ని అందిద్దాం అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం ప్రధాన ఉపాధ్యాయులు వెంకట కృష్ణయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలి ంచాలని, లేకుంటే అనర్థాలు తప్పవని హెచ్చరిం చారు. విద్యార్థులచే ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలిస్తామని, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్లాస్టిక్ వాడకం నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ నిర్వహించారు. సైన్స్ ఉపాధ్యాయులు లక్ష్మీ ప్రసాద్, భాను ప్రకాష్, విజయలు ప్లాస్టిక్ వాడకం నిరోధించి గుడ్డ సంచుల వాడకాన్ని ప్రోత్స హించాలని తెలియజేశారు. ప్రజాప్రతి ట్రస్ట్ కోఆర్డినేటర్లు చంద్రశేఖర్ వేణుగోపాల్ మాట్లాడుతున్న విద్యార్థి దశ నుంచే గ్రామాల్లో వారికి అవగాహన కల్పించి ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలనకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థు లకు వ్యాసరచన పోటీల్లో, వకృత పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందిం చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రగతి ట్రస్ట్ సిబ్బంది గంగయ్య, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూలు కిట్లు అందజేసిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర – పుంగనూరు: పట్టణంలోని ఏటగడ్డ పాలెం లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 103 మంది విద్యార్థి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చిన స్కూల్ కిట్లను టిడిపి నేత షామీర్ భాష పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా షామిర్ భాష మాట్లాడుతూ కాకుండా విద్యార్థులకు నాణ్యమైన పుస్తకాలు యూనిఫార్మ్ అన్ని పంపిణీ చేయడం జరిగిందన్నారు విద్యార్థులు వీటిని ఉపయోగించుకుని మంచి విద్యను అభ్యసించి ఉత్తీర్ణులు కావాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

2024 నవోదయ ఫలితాల్లో 52 సీట్లుతో విశ్వం విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర – తిరుపతి: 2024-2025 విద్యా సంవత్సరానికి జరిగిన జవహర్ నవోదయ విద్యాలయ 6వ తరగతి రెండోవ జాబితా ప్రవేశ పరీక్ష ఫలితాల్లో విశ్వం విద్యార్థులు జీ.జే.యశ్విన్ కుమార్,బేరి భారత్,ఎన్.మోహిత్, ఎన్.వంశితశ్రీలు సీట్లు సాధించి విజయభేరి మోగించారు, వీరితో పాటు ఎం.యశ్వంత్,ఆర్ .మహిత,ఏ. యుగంధర్,పీ. సాత్విక,పీ.లక్ష్మి నారాయణ లుపీ.గంగా జైదీప్ రెడ్డి,వీ.లాస్య, ఎన్.లిఖిత,పీ. ఉదయ శ్రీ, జీ.లక్ష్మి శ్రీ,ఎన్.కేతన్ భాస్కర్, ఎన్.జ్యోష్ణ,ఏ.గౌతం కుమార్, హేమంత్,కేథన్,ఎం.హాసిని తదితరులతో పాటు మొత్తం 52 మంది విశ్వం విద్యార్థులు సీట్లు సాధించారని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్య క్షులు, విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ యన్.విశ్వనాథ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగ ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను విశ్వం విద్యా సంస్థల అధినేత డాఎయన్. విశ్వనాథ రెడ్డి , అకడ మిక్ డైరెక్టర్ యన్.విశ్వ చందన్ రెడ్డి, కరస్పాండెంట్ యన్.తులసీ విశ్వనాథ్‌లు విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో విశ్వనాథ రెడ్డి మాట్లాడుతూ గత 34 సంవత్సరాలుగా జాతియ స్థాయిలో జరిగే సైనిక్,నవోదయ,మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షలకు తమ సంస్థలో శిక్షణ ఇస్తూ జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలతో పాటు అత్యుత్తమ మార్కులు మరియు ర్యాంకులను విశ్వం విద్యార్థులు సాదిస్తునట్ల తెలియచేశారు.

విద్యతోనే పేదరికం దూరం

- యల్లంపాటి కోటేశ్వరబాబు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విద్యతోనే పేదరికం దూరం అవుతుందని ప్రముఖ సంఘ సేవకులు యల్లంపాటి కోటేశ్వరబాబు అన్నారు. శ్రీకాళహస్తి మండలం మంగళపురి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఆయన 75మంది విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలక, పెన్నులు, బలపాలు వంటివి అందజేశారు. ఈ సందర్భంగా యల్లంపాటి కోటేశ్వరబాబు మాట్లాడుతూ... నేటి సమాజంలో పేదరికం జయించాలంటే విద్యతోనే సాధ్యమవుతుం దన్నారు. అందుకే గ్రామీణ ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థులను మరింత ప్రోత్సహిం చాలనే ఆశయంతో తాను విద్యాసామాగ్రి అందచేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఏడాది తాను ఇప్పటికే భరద్వాజకాలనీ, తుఫాను సెంటరు, చెంచులక్ష్మికాలనీ, జయరామరావు వీధిలో గిరిజనకాలనీతో పాటు మరికొన్ని చోట్ల 300మందికి పైగా పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి అందించానని కోటేశ్వరబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులకు విద్యా సామాగ్రి అందచేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ బడుల్లో చదువుకునే విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు పోవాలన్నారు. బాగా చదువుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని యల్లంపాటి కోటేశ్వర బాబుకోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డీయస్సీ పరీక్షలకు ఉచిత శిక్షణ

-బీసీ సంక్షేమ అధికారి చంద్రశేఖర్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతిలోని బీసీ స్టడీ సర్కిల్ లో డీయస్సీ పరీక్షలు రాసే వారికి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎస్.చంద్రశేఖర్ తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ శిక్షణకు బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన వారు అర్హులని ఆయన పేర్కొన్నారు. ఈ కులాలకు చెందిన వారు ఈ నెల 3నుంచి 10వ తేదీ సాయంత్రం 5గంటలలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇక్కడ 200మంది అభ్యర్థులకు ఈ నెల 15వ తేదీ నుంచి 60రోజుల పాటు ఉచిత శిక్షణ ఇస్తామన్నారు. ఉచిత శిక్షణతో పాటు స్టైఫండ్, స్టడీ మెటీరియల్ అందచేస్తామన్నారు. బీఈడీ లేదా డీఎడ్ పరీక్షలో ఉత్తీర్ణత పొంది... టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) లో అర్హత సాధించిన వారు తమ బయోడేటాతో పాటు.. తమ ప్రొవిజనల్ సర్టిఫికెట్, 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కుల జాబితాలు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు (సంవత్సర ఆదా యం రూ.లక్ష లోపు).... ఆధార్, బ్యాంకు పాసు పుస్తకం, మూడు పాస్ పోర్టు సైజు ఫోటోలు జతపరచి ఈ నెల 10వ తేదీ లోపు ఆంధ్రప్రదేశ్ బీసీ స్టడీ సర్కిల్, 4-172/2, మొదటి క్రాస్, శ్రీకృష్ణనగర్, ముత్యాలరెడ్డిపల్లె, తిరుపతిలో దరఖాస్తులు అందచేయాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు 9346221553, 9490733351, 9441456039 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని జిల్లా బీసీ సంక్షేమ అధికారి చంద్రశేఖర్ కోరారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం ఆర్టీసీ బస్ డిపో మేనేజ్మెంట్ మరియు కార్మికుల ఆహ్వానం మేరకు గౌరవనీయులు కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ , తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలుతో కలిసి ఆర్టీసీ డిపోని విజిట్ చేసి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటాన్ని ఆవిష్క రించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సభాముఖంగా మాట్లాడు తూ రాష్ట్రంలో అన్ని బస్టాండ్‌లో కల్లా కుప్పం బస్టాండ్ రోల్ మోడల్ గా ఉండాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు సీఎంఓ ఆఫీస్ కి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. అంతేకాకుండా బస్టాండ్ లో ఉండే మేనేజ్మెంట్ కి కార్మికులకి ఉండే సమస్యలు తమ దృష్టికి వచ్చిన అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి సి డి.ఎం, సీనియర్ ఆర్ టి సి ఎంప్లాయ్ బలరాం, తెదేపా నేతలురాజకుమార్,జాకీర్, సత్యేంద్ర శేఖర్, శాంతరామ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు ఆదర్శనీయం : బొజ్జల బృందమ్మ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: హెల్పింగ్ హ్యాండ్స్ సేవలు ఆదర్శనీయమని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ కొనియాడారు. హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిభావంతులకు బుధవారం 150వ నెల నిత్యావసర సరుకులు, దుప్పట్లు పూసలవీధిలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బొజ్జల బృందమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మునీర్ బాషా తనకు ఉన్నదానిలోనే పేదలకు సేవ చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఇది చాలా గొప్ప విషయమన్నారు. హెల్పింగ్ హాండ్స్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను బృందమ్మ కొనియాడారు. ప్రతి ఒక్కరూ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శంగా తీసుకుని పేదలకు వారి వంతు సహాయం చేయాలని కోరారు. తన వంతు సహాయంగా ఈ సంస్థకి ప్రతి నెల రూ. 10వేలు ఆర్థికసాయం చేస్తానని తెలియజేశారు. తమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక ప్రతిభావంతులకు ప్రతి నెలా రూ. 6వేలు ఎన్టీఆర్ భరోసా పింఛను అందజేస్తున్నారని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం కూడా పేదలు, ప్రత్యేక ప్రతిభావంతులను ఆదుకునే కార్యాచరణ చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగినేని చెంచయ్యనాయుడు, మైనారిటీ నాయకుడు షాకీర్ అలీ, హెల్పింగ్ హాండ్స్ సంస్థ సభ్యులు గరికపాటి రమేష్ బాబు, బాబా ఫరీద్, హరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరిలో శరవేగంగా అభివృద్ధి పనులు

విశాలాంధ్ర - చంద్రగిరి: సమస్య ఏదైనా పరిష్కారం కొరకు ముందడు వేస్తూ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా చంద్రగిరిలో శరవేగంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి."మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" ఇంటింటి ప్రచా రంలో రహదారులు గుంతలు కారణంగా ఎంతో మంది మహిళలు, పెద్దలు, యువత గాయాలపాలు అయినట్లు పులివర్తి నానికి గుర్తించారు. గెలిచిన నెలలోపే రోడ్డు మరమ్మత్తులు ప్రారంభిం చారు.రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు పోయింది. మరి నియోజకవర్గ పరిస్థితి ఏమిటో అందరికీ తెలిసిన విషయమే అయినప్పటికీ శాసనస భ్యులు పులివర్తి నాని తనదైన శైలిలో చంద్రగిరిని ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. సాకులు చెప్పి అభివృద్ధిని పక్కన పెట్టక చంద్రగిరి నుంచి శ్రీని వాసమంగాపురం రోడ్డుకు శ్రీకారం చుట్టి చక చక పనులు సాగిస్తున్నారు.

'జగనన్న హద్దు రాళ్లు' తొలగించి... తెలుగుదేశం జెండాలు నాటి...

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి : తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం అక్కుర్తి రెవిన్యూ పరిధిలో బుధవారం అన్నదాతలు వినూత్న నిరసన చేపట్టారు. జగన్ ప్రభుత్వ హయాంలో 'జగన్న భూ రక్ష' పేరుతో భూములు సర్వే చేయించి... జగన్ బొమ్మలు ఉన్న సరిహద్దు రాళ్లు నాటించిన సంగతి తెలిసిందే. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. జగన్ బొమ్మలు ఉన్న పట్టాదారు పాసుపుస్తకాలు రద్దుచేసి... వాటి స్థానంలో కొత్త పాసుపుస్త కాలు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి మండలం అక్కుర్తి రైతులు చాలా మంది తమ పొలాల్లో జగన్ ఫోటోలతో ఉన్న సరిహద్దు రాళ్లు తొలగించారు. వాటి స్థానంలో తెలుగుదేశం పార్టీ జెండాలు పాతారు. ఈ సంఘటన చర్చనీయాంశంగా మారింది.

ముక్కంటి అన్న దానానికి రూ.2.50లక్షలు విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి హైదరాబాదుకు చెందిన రామకృష్ణరావు, మధు కుమారి అనే భక్తులు ఇటీవల రూ. 2,50,001లు విరాళంగా అందిం చారు. ఆలయ అధికారులు ఈ విరాళం స్వీకరిం చారు. దాతలకు కృతజ్ఞ తలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనా నంతరం గురుదక్షిణా మూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీనేతలక్కమనేనిమధుబాబు,నవీన్,ఏఈవోసతీష్ మాలిక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు కిట్లు పంపిణీ

విశాలాంధ్ర -సూళ్లూరుపేట : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోటపోలూరు నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ వారు అందిచ్చే స్టూడెంట్ కిట్స్ ను స్థానిక గ్రామ నాయకురాలు ఈస నక శ్రీవాణి, ఆరనివిజయ్ భాస్క ర్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి, వల్లూ రురాజ చేతులు మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీవాణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి బాగా చదువుకొని ఉన్నత స్థాయి అలాగే గ్రామానికి మంచి పేరు తెచ్చే విధంగా చదువుకోవాలని తెలిపారు. వల్లూరు రాజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు మంచి బ్యాగు ,పుస్తకాలు, యూనిఫామ్, షూస్, అందజేయడం చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి.చంద్రజిత్ యాదవ్ ,తోటి ఉపాధ్య యులు,ఉపాధ్యాయురాలు,విద్యార్థి విద్యార్థి నులు, గ్రామ యువత పాల్గొన్నారు.

అక్రమ తవ్వకాలను అడ్డుకున్న అధికారులు

జెసిబి,5 ట్రాక్టర్లు పట్టివేత

విశాలాంధ్ర - దొరవారిసత్రం :దొరవారిసత్రం మండల పరిధి లోని నెలబల్లి గ్రామ సమీపంలోని చెరువులో అక్రమంగా గ్రావేలు తరలిస్తున్న జెసిబి, 5 ట్రాక్టర్లను బుధవారం ఇరిగేషన్ అధికారులు పట్టుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా నెల బలి చెరువు నుండి గ్రావెల్ తరలి స్తుండగా ట్రాక్టర్లను, జేసీబీ పట్టుకొని సీజ్ చేశారు. అనంతరం పట్ట బడ్డ జెసిబి, 5 ట్రాక్టర్లను దొరవారిసత్రం పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. ఎవరైనా సరే అనుమతి లేకుండా మట్టి, గ్రావులను చెరువుల నుండి తరలిస్తే కఠినమైన చర్యలు తీసుకుం టామని ఇరిగేషన్ అధికారులు తెలిపారు.

ఏరియా ఆసుపత్రిలో ఓఆర్ఎస్ఎల్ కార్నర్ ఏర్పాటు

విశాలాంధ్ర - పుంగనూరు: పుంగనూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఓఆర్ఎస్ఎల్ కార్నర్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు అకాల వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా డయేరి యా కేసులు అధికంగా నమోదు అవు తున్నాయన్నారు దీనివ లన జిల్లా వైద్య అధికారుల ఆదేశాల మేరకు ఓఆర్ ఎస్ఎల్ కార్నర్ ఏర్పాటు చేయడం జరిగింద న్నారు ఆసుపత్రికి వచ్చే రోగులు వైఆర్ఎస్ఎల్ నో ఉపయోగించుకోవాలని కోరడం జరిగింది.

నోటు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట ప్రభుత్వ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు బుక్స్, స్కూల్ బ్యాగులును దొడ్డ కరుణాకర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో పోటీపడి మంచి మార్కులు తెచ్చుకోవాలని, ఆర్థిక ఇబ్బందులతో చదువులు ఆగకూడదని, ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'తల్లికి వందనం' పథకం కింద ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని మీరు చదువుకుంటున్న స్కూల్‌కి, తల్లిదండ్రులకి, మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుబ్బరామిరెడ్డి, రైతు నాయకులు బిరుదుల కృష్ణారెడ్డి, బిరుదుల భాస్కర్ రెడ్డి, రాధా రాయల్, గురువారెడ్డి, అయ్యప్ప, హెచ్ఎం భారతి, స్కూల్ టీచర్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా సత్యమ్మ తల్లి ఊరేగింపు

విశాలాంధ్ర-పాకాల: పాకాల పట్టణంలో సత్యమ్మ తల్లి ఊరేగింపు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పట్టణంలో కొలువై ఉన్న సత్యమ్మ తల్లికి మూడు రోజులపాటు జాతరను నిర్వహించారు. జాతర ముగింపు సందర్భంగా సత్యమ్మ తల్లి విగ్రహాన్ని ట్రాక్టర్ లో ఉంచి అందంగా పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించి మేళ తాళాలతో, టపాకాయలు పేల్చుతూ పురవీధులలో అత్యంత వైభవంగా ఊరేగించారు. పట్టణ వ్యాప్తంగా ప్రజలు తల్లికి కొబ్బరికాయలు కొట్టి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులతోపాటు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

40 మద్యం బాటిళ్లు పట్టివేత

విశాలాంధ్ర-కోట: కోటక్రాస్ రోడ్డు సమీపంలోని చల్లకాలువవద్ద బుధవారం నెల్లూరుపల్లికి చెందిన రమణయ్య అక్రమంగా బైక్ పై మద్యం తీసుకుని వెళు తుండగా పోలీసులు దాడి చేసి అతని వద్ద గల 40 మద్యం బాటిల్లను,బైకును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

నూతన చట్టాలపై అవగాహన అవసరం

చిల్లకూరు ఎస్ఐ సుధీర్ కుమార్

విశాలాంధ్ర-చిల్లకూరు: నూతన నేరచట్టాలు అమలు లోకి వచ్చాయని, ప్రతి పౌరుడు ఈ నూతన చట్టాలను తెలుసుకోవాలని చిల్లకూరు ఎస్ ఐ సుధీర్ కుమార్ బుధవారం తెలిపారు. వరగలి అడ్డరోడ్డు వద్ద జులై 1 వ తేదీ నుండి అమలు లోకి వచ్చిన చట్టాలపై వాహన చోదకులకు, స్థానికులకు, ప్రజలకు అవగాహన కోసం పలు అంశాలను విపులంగా విశదీకరించి సులభమైన పద్ధతిలో వివరించారు. ప్రధానంగా రహదారిపై ప్రమాదం సంభవించిన ప్పుడు, వాహనం నడిపేవారు ఖచ్చితంగా పోలీసులకు తెలపాలి లేకపోతే న్యాయమూర్తి దృష్టికి తీసుకుని పోవాలని అలా చేయకుండా ఉన్న పరిస్థితులలో చట్టం చాలా కఠినంగా అమలు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. గతంలో ఇండియన్ పీనల్ కోడ్ (ఇప్పుడు భారతీయ న్యాయ సంహితగా, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ఇప్పుడు భారతీయ నాగరిక్ సురక్ష సంహితగా మరియు ఇండియన్ ఎవిడెన్సు యాక్టు ఇప్పుడు భారతీయ సాక్ష్య అభియాన్‌గా మారాయని తెలిపారు. ప్రమాదంలో అవతలి వ్యక్తికి మరణం సంభవిస్తే, ప్రమాదానికి కారణమైన ముద్దాయికి 10 సంవత్సరాలు శిక్ష పడుతుంని ప్రతి ఒక్కరూ వాహనాలు జాగ్రత్తగా నడపాలన్నారు.

ఒలంపియాడ్ పరీక్షల్లో ఎంజీఎం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఒలంపియాడ్ పరీక్షల్లో ఎంజీఎం పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. వి.ధరణి, బి.నిఖిల్, రవిసాయి, లిఖిత్ కుమార్ అనే విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో టాపర్స్ గా నిలిచారు. ఇక ఆరు మంది విద్యార్థులు ఎక్స్ లెన్స్ పతకం సాధించారు. 36 మంది మొదటి శ్రేణి, 16 మంది ద్వితీయ శ్రేణి, 16 మంది తృతీయశ్రేణి సాధించారు. ఈ విద్యార్థులకు ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ నుంచి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. అంతేకాకుండా 2023-24 విద్యాసంవత్సరానికి ఎంజీఎం పాఠశాల గోల్డెన్ స్కూల్ అవార్డుగా నామినేటెడ్ అయింది. ఒలంపియాడ్ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల డైరెక్టరు గుద్దూరు మయూర్ అభినందించారు. ఈ కార్యక్రమం లో ఎంజీఎం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునిరత్నం నాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదాపైమాట్లాడే హక్కు వైవి.సుబ్బారెడ్డికి లేదు

తిరుపతి పార్లమెంటు యస్.టి.సెల్.అధ్యక్షులు ఎం.సుబ్బయ్య

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి : ఐదు సంవత్సరాలు ఎంపిగా ఉండి, కనీసం ఒక్కసారి కూడా ప్రత్యేక హోదా గురించి మాట్లాడని వారు ఇప్పుడు ప్రత్యేక హోదా గురించి మాట్లాడే హక్కు వై. వి.సుబ్బారెడ్డికి లేదని తిరుపతి పార్లమెంటు యస్.టి. సెల్. అధ్యక్షులు సుబ్బయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో వున్న ప్పుడు 22మంది ఎంపిలు 5 సంవత్సరాలు ప్రత్యేక హోదా గురించి పార్లమెంటులో అడగనే లేదని అన్నారు. దాని వూసేలేదని, అప్పుడు లేవని నోర్లు ఇప్పుడా లేచేది అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌ను కనీసం రాజధాని లేని రాష్ట్రంగా చేసారని, మరి ఏ ముఖం పెట్టుకొని సిగ్గులేకుండా ఈరోజు ప్రత్యేకహోదా గురించి ఎలా మాట్లడతారూ సుబ్బారెడ్డి అని ప్రశ్నించారు.

మాదిగవాడల్లో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేయాలి

విశాలాంధ్ర-చిత్తూరు: నియోజకవర్గంలోని అన్ని మాదిగ వాడల్లో ఎమ్మార్పీ ఎస్ జెండాను ఎగరేయా లని ఆ సంఘ నాయకుడు హరిబాబు పిలుపునిచ్చారు బుధవారం స్థానికంగా నియోజకవర్గస్థాయి ఎమ్మా ర్పీఎస్ నాయకులతో సమావేశం జరిగింది ఎస్సీ వర్గీకరణకు నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వం సానుకూలంగా ఉందన్న సూచ నలు కనిపిస్తున్నాయన్నారు. మంద కృష్ణ మాదిగ సారథ్యంలోని ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంలో ఈనెల 7 నుంచి జండా రెపరెపలాడాలన్నారు అనంతరం భవిష్యత్తు కార్యాచరణను రూపొందించారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు నియోజ కవర్గంలోని పుంగ నూరు చౌడేపల్లి సోమల సదుం రొంపిచర్ల పులిచెర్ల మండలాలకు చెందిన ఎమ్మార్పీఎస్ కన్వీనర్లు కో కన్వీనర్లు మొగలేశ్వర్ నాగభూష ణం వెంకటరమణ హరిబాబు ఆంజప్ప హరి బాబు మణికంత రెడ్డప్ప కృష్ణయ్య సుబ్రహ్మణ్యం సహదేవ సురేంద్రబాబు నాయకులు పాల్గొన్నారు.

నందీశ్వరునికి ప్రదోష పూజలు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీపల్లికొండేశ్వర స్వామి ఆలయంలో బుధవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటలకు నందీశ్వరునికి త్రయోదశి ప్రదోష పూజలు ఘనంగా నిర్వహించారు. త్రయోదశిని పురస్కరించుకొని ఆలయంలో నంది మండపం వద్ద నందీశ్వరునికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఆలయకార్యనిర్వహణ అధికారి కోటి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ప్రధానార్చకులు కార్తికేసన్, శంకర్ శర్మ బృందం భక్తుల శివనామ స్మరణాల మధ్య నందీశ్వరునికి పాలు, పెరుగు, నెయ్యి, కొబ్బరినీళ్లు, తేనె, విభూది, గంధం తదితర పూజా ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించిన తర్వాత స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ పూజా క్రతువు మరగదాంబిక వాల్మీకేశ్వర స్వామి, నందీశ్వరునికి ఏకకాలంలో పూజలు నిర్వహించడం జరిగింది. నందీశ్వరునికి అలంకరణ పూర్తయిన తర్వాత ఆలయ అర్చకులు

ప్రధాన హారతి ఇచ్చారు. తదనంతరం మరగదాంబికా వాల్మీకేశ్వర స్వామి ఉత్సవమూర్తులను ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు. త్రయోదశి పూజలో శ్రీకాళహస్తి డివిజనల్ పంచాయతీ అధికారి ప్రభురెడ్డి పాల్గొన్నారు. త్రయోదశి పూజ సందర్భంగా భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు

నారా లోకేష్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర కార్వేటినగరం: విద్యా శాఖ ఐటీ మంత్రి నారా లోకేష్ బాబును బుధవారం ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యాయ వాణి సంపాదకులు గాజుల నాగేశ్వరరావు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఉపాధ్యాయ సమస్యలపై మంత్రికి వివరించారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.

యేసు మేరీ మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే థామస్

విశాలాంధ్ర - కార్వేటినగరం : అనారోగ్యంతో యేసు మేరీ మృతి చెందడంతో బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అల్లగుంటలో యేసు మేరీ మృతి దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చురు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామన్నారు. ఎమ్మెల్యే వెంట పొన్న యుగంధర్, రాష్ట్ర రైతు కార్యదర్శి జనార్దన్ రాజు, పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, బిగల రమేష్, రవియాదవ్, పోదుటూరు రాజా, రుక్కు బాబు, ఏకంబరం, అదే విధంగా ఎంఎం విలాసం గుండుగాని దళితవాడలో టిడిపి సీనియర్ నాయకులు యశోదమ్మ, మృత దేహాన్నికి ఎమ్మెల్యే డాక్టర్ థామస్ నివాళులు అర్పించారు.

తంగేళ్లపాలెం సింగిల్ విండో పర్సన్ ఇంచార్జిగా రవిబాబు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తంగేళ్లపాలెం సింగిల్ విండో సొసైటీ పర్సన్ ఇన్చార్జ్ గా శ్రీకాళహస్తి సబ్-డివిజనల్ కో -ఆపరేటివ్ కార్యాలయ అసిస్టెంట్ రిజిస్ట్రార్ పి.రవిబాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సింగిల్ విండో త్రీమెన్ కమిటీ చైర్మన్ గా ఉన్న పి. మణిబాబునాయుడు వైసీపీ ప్రభుత్వం మారడంతో గత నెల 9వ తేదీన తన పదవికి రాజీనామా చేశారు. దీంతో సింగిల్ విండో సొసైటీ పర్సన్ ఇంచార్జి గా పి. రవిబాబు ను నియమించారు. ఈయన్ని కార్యాలయ సీఈవో పి. చిరంజీవిరెడ్డి, సిబ్బంది అభినందించారు. రైతులకు పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, ఎరువులు సకాలంలో అందిస్తామని రవిబాబు ఈ సందర్భంగా తెలిపారు.

మహిళల స్వయంఉపాధి లక్ష్యంగా కుట్టు శిక్షణ ప్రారంభం

విశాలాంధ్ర- తిరుపతి: వేమనవిజ్ఞానకేంద్రం అధ్వర్యంలో జనశిక్షణ సంస్థ సహకారంతో టైలరింగ్ శిక్షణ నేడు ప్రారంభం అయింది.ఈ శిక్షణ జూలై 3 వ తేది నుండి 105 రోజులపాటు ఈ కార్యక్రమం జరుగుతుందని కార్యక్రమాన్ని ప్రారంభించిన వేమనవిజ్ఞానకేంద్రం గౌరవ సలహాదారు టెంకాయలదామోదరం,జనశిక్షణసంస్థ డైరెక్టర్ మోహన్ గారు తెలియ చేసారు.టైలరింగ్ నేర్చుకోవడం వల్ల కుటుంబంలో ఆర్థికంగా స్థిరత్వం వచ్చి కుటంబఅభివృద్ధికి కారణం అవుతుందన్నారు.కార్యక్రమంలో సద్దినారాయణ, తహసున్నిసా, మునిలక్ష్మి, ప్రతినిధి సుధాకర్, ట్రైనర్ సుమతి టైలరింగ్ నేర్చుకోవడానికి వచ్చిన మహిళలు పాల్గొన్నారు.

అంగవైకల్య ధ్రువీకరణ పత్రానికి నేటి నుంచే శిబిరాలు

విశాలాంధ్ర - తడ: నేటి నుంచి తడ లోని అన్ని మీసేవ , గ్రామ సచివాలయంలలో అంగ వైకల్యం ఉన్న పిల్లలకు అంగ వైకల్య ధృవీకరణ శిబిరాలు నిర్వహించ నున్నట్లు తడ ఎంపిడివో మురళి కృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. అంగవైకల్యం కలిగిన పిల్లలకు ఉచిత విద్యా రిజర్వేషన్లు బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కొరకు రాష్ట్ర ప్రభుత్వము అంగవైకల్య ధ్రువీకరణ పత్రాల కోసం సదరం స్లాట్ బుకింగ్ శిబిరాలను జూలై నుండి సెప్టెంబర్ వరకు మండలంలోని అన్ని మీ సేవ కేంద్రాలు గ్రామ వార్డు సచివాలయాల్లో ముందస్తు స్లాట్లను బుక్ చేసుకోవాలని స్లాట్లు బుక్ చేసుకున్న వారికి ఇచ్చిన తేదీలలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అంగవైకల్య పరీక్షలు జరుగుతాయని ఆపై వారికి వైకల్య ధ్రువీకరణ పత్రాలను అందజేస్తారని తెలియజేశారు. ఈ అవకాశాన్ని అంగవైకల్య విద్యార్థుల తల్లిదండ్రులు ఉపయోగించుకుని ప్రభుత్వం అందించే రిజర్వేషన్ అర్హత పొందాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క అంగ వైకల్య విద్యార్థి ఉపయోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

ఆలకించి ఆశీర్వదించిన బొజ్జల బృందమ్మ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఎన్నికలలో ఇచ్చిన హామీని అమలు చేస్తూ గత రెండు రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన సామాజిక భద్రతా పింఛన్లను అందుకున్న లబ్దిదారుల విజ్ఞాపనను ఆలకించి బొజ్జల బృందమ్మ నిండు మనస్సుతో ఆశీర్వదించారు. సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొనడానికి బుధవారం స్థానిక జయరాం రావు వీధికి విచ్చేసిన మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ పెన్షన్లను అందుకున్న కొందరు లబ్దిదారులను కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పింఛను దారులను కలవడానికి వెళ్ళిన బృందమ్మతో కొందరు లబ్దిదారులు మాట్లాడుతూ, మూడు వేల నుండి నాలుగు వేలకు పెన్షన్ ను పెంచి, ఏప్రిల్ మాసం నుండి పెంపుదల వర్తింప చేసి మొత్తం ఏడు వేల రూపాయలను తమకు అందించి, తమకు అండగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు. కుటుంబ సభ్యుల చేత తమ పనులు చేయించుకుంటూ, కదలలేని స్థితిలో ఉన్న హమీదా బేగం అనే యువతికి సాధారణ వికలాంగులకు ఇస్తున్నట్లుగా పింఛను ఇవ్వడం తెలుసుకున్న బృందమ్మ ఆ యువతి యొక్క దీన స్థితిని చూసి చలించిపోయి, ఆమెకు మరొక సారి వైద్యుల చేత పరీక్ష చేయించి పూర్తి స్థాయిలో పింఛను అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పురపాలక సంఘం, 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ డాక్టర్ నివేదిత మోరె, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి, మాజీ కౌన్సిలర్ షేక్ మహబూబ్ బాషా, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు సయ్యద్ చాంద్ బాషా, రియాజ్, హబీబ్, నాయి బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, బిజెపి ఓబిసి నాయకుడు పాండు, కృష్ణమూర్తి, భాస్కర్, మణి, వంశీ, శేషు, శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక విద్య వ్యవస్థను కాపాడాలి: బిటిఏ

విశాలాంధ్ర-దొరవారిసత్రం : దొరవారిసత్రము మండలంలోని ఏకొల్లు,పూలతోట కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల్లో బుధవారం బిటిఏ సభ్యత్వ నమోదు చేశారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన బిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి.రమేష్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 117 అని రద్దుచేసి 3,4,5 తరగతులను ప్రైమరీ పాఠశాలలో కలిపి ప్రాథమిక విద్య వ్యవస్థను కాపాడాలని కోరారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మండలంలోని పాఠశాలలన్నీ సందర్శించి ఉపాధ్యాయుల నుంచి సభ్యత్వం స్వీకరించారు. బీటీఏ రాష్ట్ర కార్యదర్శి కె.మునిస్వామి మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో బహుజన టీచర్స్ అసోసియేషన్ సమర్థవంతంగా పనిచేస్తుందని, ఉపాధ్యాయ హక్కుల సాధనకు ముందు ఉంటుందని ,సంఘాన్ని ఉపాధ్యాయులు అందరూ బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బి టి ఏ జిల్లా నాయకులు శేషయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. తరువాత మండల విద్యాశాఖ అధికారులను కలిసి మండలంలోని సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.రవి,జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసులు,బిటిఏ దొరవారిసత్రము ప్రధానకార్యదర్శి టి.నాగరాజు, మండల కోశాధికారి వినయ్ కుమార్,మండల నాయకులు దొరబాబు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల పోలీసులకు ఎస్పీ అభినందనలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామ సమీపంలో బుధవారం రూ. 1.91 కోట్లు విలువ చేసే 4టన్నుల 158 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో ఎర్రగుంట్ల పోలీసులను జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్ అభినందించారు. ఇందుకు సంబంధించిన వాహనాలు, దుంగలను స్వాధీనం చేసుకోవడం, నిందితులను పట్టుకొనేందుకు చాకచక్యంగా వ్యవహరించినందుకు సీఐ ఈశ్వరయ్య, ఎస్ఐలు భాస్కర్‌రెడ్డి, చిరంజీవి ఇతర సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

ఎమ్మెల్యేను కలిసిన ఏపీ ఎన్జీవో అసోసియేషన్

విశాలాంధ్ర - కమలాపురం : ఆంధ్రప్రదేశ్ ఎన్జీవో అసోసి యేషన్ కమలాపురం ఎన్జీవో నాగలక్ష్మి రెడ్డి. కార్యదర్శి వెంకటరత్నం తోటి ఉద్యోగస్తులతో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు కలిసి ఎమ్మెల్యేకి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం ఉద్యోగులు తమ వంతు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారి నరసింహారెడ్డి జాయింట్ సెక్రటరీ కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలి

రాష్ట్ర వాణిజ్య కార్యదర్శి గంజి సుబ్బరాయుడు

విశాలాంధ్ర- సిద్దవటం : కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో కూటమి ప్రభుత్వానికి కష్టపడ్డ వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని బుధవారం మాధవరం నందు తన నివాసంలో రాష్ట్ర వాణిజ్య కార్య నిర్వహణ కార్యదర్శి గంజి సుబ్బరాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి గెలుపు కోసం ఎనలేని కృషి చేసిన రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతికారి కృష్ణకు రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పోస్ట్ ఇవ్వాలని ఆయన అన్నారు తిరుపతి రాజంపేట కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ఆయన చేసిన కృషి మరువలేనిది అని ఆయన ఎన్నికల ప్రచారం చేసినచోట ప్రతి పోలింగ్ బూత్ లో మెజార్టీ వచ్చిందని తిరుపతి అభ్యర్థి గెలుపు కోసం రాజంపేట అభ్యర్థి గెలుపు కోసం ఆయన అన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారమే ధ్యేయం

విశాలాంధ్ర-పీలేరు: విద్యుత్ సమస్యల పరిష్కార గేయంగా వేదికను ఏర్పాటు చేశామని పీలేరు విద్యుత్ ఈఈ. ముని చంద్ర తెలి పారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ తిరుపతి ఎస్ ఇ.సురేంద్ర నాయుడు ఆదేశాల మేరకు పీలేరు డివిజన్ నందు గల పీలేరు, పీలేరు రూరల్, కలికిరి సబ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల నుండి వచ్చిన రైతుల సమస్యల గురించి పీలేరు డివిజన్ కార్యాలయం నందు ఏఈ శ్రీనివాసులు సుధాకర్,ఏ డి ఈ శివయ్య,డిస్కం ఏఈ రామమూర్తి జ్ఞాన శేఖర్ వారి ఆధ్వర్యంలో రైతుల సమస్యల మీద వారి ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం 12 సమస్యలను పరిష్కరించామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామసముద్రం మండల అధ్యక్షులు సహాయ కార్యదర్శి రేవంత్ ,సురేష్ , బాలయ్య , మనికంట , ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-రామసముద్రం: విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలని మండల ఏఐఎస్ఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా బుధవారం మాట్లాడుతూ నీట్ లీకేజ్ కారణమైన వారిని అరెస్ట్ చేయాలని కారణమైన ఎన్టిఏ సంస్థను రద్దు చేయాలి డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వంనీట్ రీక్షను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలన్నారు.

నామినేటెడ్ పదవుల్లో కూటమి ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలి

రాష్ట్ర వాణిజ్య కార్యదర్శి గంజి సుబ్బరాయుడు

విశాలాంధ్ర- సిద్ధవటం : కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్లో కూటమి ప్రభుత్వానికి కష్టపడ్డ వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని బుధవారం మాధవరం నందు తన నివాసంలో రాష్ట్ర వాణిజ్య కార్య నిర్వహణ కార్యదర్శి గంజి సుబ్బరాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి గెలుపు కోసం ఎనలేని కృషి చేసిన రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతి కారి కృష్ణకు రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పోస్ట్ ఇవ్వాలని ఆయన అన్నారు తిరుపతి రాజంపేట కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ఆయన చేసిన కృషి మరువలేనిది అని ఆయన ఎన్నికల ప్రచారం చేసినచోట ప్రతి పోలింగ్ బూత్ లో మెజార్టీ వచ్చిందని తిరుపతి అభ్యర్థి గెలుపు కోసం రాజంపేట అభ్యర్థి గెలుపు కోసం ఆయన చేసిన కృషి ప్రతి కార్యకర్తకు తెలుసు అని అన్నారు. ఎంతోమందికి సహాయ కార్యక్రమాలు వేశారని రాష్ట్ర అధిష్టాన వర్గం పరిశీలించి రాష్ట్రంలో సముచిత న్యాయం చేయాలని ఆయన అన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు

విశాలాంధ్ర - కమలాపురం : ఆంధ్రప్రదేశ్ ఎన్జీవో అసోసియేషన్ కమలాపురం ఎన్జీవో నాగలక్ష్మి రెడ్డి. కార్యదర్శి వెంకటరత్నం తోటి ఉద్యోగస్తులతో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు కలిసి ఎమ్మెల్యేకి పుష్పకత్వాలు చాలా వాళ్ళతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు ప్రభుత్వం ఉద్యోగులు తమ వంతు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారి నరసింహారెడ్డి జాయింట్ సెక్రటరీ కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల పోలీసులకు ఎస్పీ అభినందనలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామ సమీపంలో బుధవారం రూ.1.91 కోట్లు విలువ చేసే 4టన్నుల 158 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో ఎర్రగుంట్ల పోలీసులను జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశల్ అభినందించారు. ఇందుకు సంబంధించిన వాహనాలు, దుంగలను స్వాధీనం చేసుకోవడం, నిందితులను పట్టుకొనేందుకు చాకచక్యంగా వ్యవహరించినందుకు సీఐ ఈశ్వరయ్య, ఎస్ఐలు భాస్కర్‌రెడ్డి, చిరంజీవి ఇతర సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

దత్త పుత్రుల దాహం.. నమ్మకానికి ద్రోహం

మైనింగ్ డైరెక్టర్ వెంకటరెడ్డిపై సిబిఐతో సమగ్ర విచారణ జరపించాలి

పోతుగుంట రమేష్ నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట: దత్తపుత్రుల దాహంతో.. నమ్మకానికి ద్రోహం చేశారని, వైయస్సార్సీపి ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెప్పిన వారికే మంగంపేటలో ఎక్కువ మంది పుంగనూరు, పీలేరు ప్రాంతం వాళ్లకే ఉద్యోగ అవకాశాలు కల్పించి స్థానికులకు అవకాశాలు ఇవ్వలేదని, మైనింగ్ డైరెక్టర్ వెంకటరెడ్డి పై సిఐడి లేదా సిబిఐ సంస్థ ద్వారా సమగ్ర విచారణ జరిగి చర్యలు తీసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు డిమాండ్ చేశారు. రాజంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మైనింగ్ శాఖలో డైరెక్టర్ గా ఉన్న వెంకట్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో మైనింగ్ విచ్చలవిడిగా దోపిడీ జరిగిందని అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలోని అన్ని నదుల్లో ఇసుకను తమ ఇష్టారాజ్యంగా వైఎస్ఆర్సిపి బడా నాయకులు దోచుపెట్టడమే కాక తను కూడా విచ్చలవిడిగా అక్రమార్జన చేశాడని ఆరోపించారు. మంగంపేటలో ముగ్గురాయిని దోచుకోవడానికి అతనిని డైరెక్టర్గా నియమించారని, వారి హయాంలో మంగంపేటలో ఏ గ్రేడ్ రాయిని బి గ్రేడ్ గానూ, సీ గ్రేడ్ గానూ చూపించి తన బినామీలకు వేలాది టన్నుల రాయి ఇచ్చి కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని కొల్లగొట్టి దాచుకున్నారని అన్నారు. ఆ అక్రమార్జనతో ఏటీవల రాజంపేట, రైల్వే కోడూరు ఎన్నికల్లో విచ్చలవిడిగా ఖర్చు పెట్టారని, వీటి వెనుక వెంకటరెడ్డి తో పాటు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లాంటివాళ్ళు ఎంతో మంది ఉన్నారని ఆరోపించారు. ఈ పెద్ద స్కాం తో వేల కోట్ల రూపాయల ప్రభుత్వ ధనం నష్టపోవడమే కాక వైసిపి నాయకులు చేతుల్లోకి మరియు వెంకటరెడ్డి చేతికి అందిందని, కావున సమగ్ర విచారణ జరగాలంటే ఒక ప్రత్యేక అధికారిని నియమించి రాష్ట్ర పరిధిలో సిఐడి ద్వారా గాని లేదా సిబిఐ ద్వారా విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓపిసి మోచ రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టపోగల ఆదినారాయణ, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు జీ.కే నాగరాజు, రమణ, పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ, బీజేవైఎం మండల అధ్యక్షులు పత్తిపాటి నవీన్ కుమార్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు వేణుగోపాలచారి, బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు డిపో నుంచి మరిన్ని సర్వీస్ లు నడపాలని పీలేరు డిఎం బండ్ల కుమార్ కు వినతిపత్రాన్ని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి కలప రవి, రాజంపేట పార్లమెంట్ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ నాయకులు వినతిపత్రం అందజేశారు.పీలేరు డిపో నుండి టి. సుండుపల్లి, సానిపాయి మీదుగా రాజంపేట వరకు ఆ రహదారిపై ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని అక్కడ పరిసర ప్రాంతాల ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రయాణికులు సౌకర్యార్థం కోసం ఆర్టీసీ బస్సు సర్వీసులను నడుపుటకు పీలేరు డిపో డి ఎం బండ్ల కుమార్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ రూటు లలో బస్సు సర్వీసులను నడిపించాలని పేర్కొన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేనపార్టీ కార్యదర్శి కలప రవి పీలేరు మండల ఉపాధ్యక్షుడు గురుమోహన్, మండల కార్యదర్శి రాజేష్,జనసేన నాయకులు సుబ్బయ్య, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టవేయాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-మదనపల్లి : మదనపల్లె నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా జోరందుకుందని ఎఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ బుధ వారం ప్రకటనలో ఆరోపిం చారు. రెవెన్యూ, పోలీసు, మైనింగ్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే యదేచ్చగా ఇసుక అక్రమ రవాణా జరుగుతోందన్నారు.నిమ్మనపల్లి ప్రాజెక్టు ఏరు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకాసరులు ప్రతి రోజూ టిప్పర్లతో అక్రమార్గాన తరలిస్తూ రూ. లక్షలు గడుస్తున్నారని విమర్శించారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి, భూగర్భ జలాలు పెంపొందించేందుకు కృషి చేయాల్సిన అధికారులు ఎందుకు టిప్పర్ల జోలికి పోవడం లేదన్నారు. మదనపల్లె రూరల్ లోని వేంపల్లె సమీపంలో ఉన్న సమ్మర్ స్టోరేజ్ నుంచి ఇసుకను తరలిస్తున్నారని స్థానిక ప్రజలు మండల రెవెన్యూ అధికారులకు సమాచారం ఇస్తున్నా పట్టించుకోకపోవడంలేదు.

సి.రామచంద్రయ్యకు ఎమ్మెల్సీ పదవిపై హర్షం

విశాలాంధ్ర- సిద్ధవటం : రాష్ట్ర సీనియర్ నాయకులు సి రామచంద్రయ్యకు రాష్ట్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం సి రామచంద్రయ్య కు ఎమ్మెల్సీగా ఎన్నిక చేయడం హర్షించదగ్గ విషయమని ఉమ్మడి కడప జిల్లా మాజీ తెలుగు యువత ఉపాధ్యక్షులు కుప్పాల వెంకటసుబ్బయ్య మండల కేంద్రమైన సిద్దవటంలో తెలియజేశారు. గతంలో ఎన్నో పదవులు అలంక రించి రాష్ట్ర చరిత్ర సృష్టించిన సి రామచంద్రయ్యకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆయనకు గౌరవ సంప్రదాయంగా ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం కూటమి నేతలకు ఉత్సాహంగా ఉందని అన్నారు వైయస్సార్ పార్టీ ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా ఉన్న సి రామచంద్రయ్య వైయస్సార్ పార్టీ ప్రభుత్వం పట్ల ప్రజలపై ధరల నియంత్రణలో పెను భారం మోపుతున్నారని రాష్ట్ర అభివృద్ధి చేయలేదని తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారని ఆయన పదవుల కోసం ఏనాడు పాకులాడలేదు అని ఏ ప్రభుత్వమైనా కూడా ఆయన సేవలు గుర్తించి పదవులు ఇస్తున్నారని కుప్పాల వెంకటసుబ్బయ్య అన్నారు రాజంపేట నియోజకవర్గంలో ప్రతి మండలంలో ఆయనకంటూ తగిన గుర్తింపు ఉందని త్వరలో ఆయనకు ఘనంగా సన్మానం చేయబోతున్నామని తెలియజేశారు.

మదనపల్లె స్పిన్నింగ్ మిల్స్ వర్కర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె స్పిన్నింగ్ మిల్స్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం, నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ప్రెసిడెంట్ నందగోపాల్, వైస్ ప్రెసిడెంట్ క్రిష్ణారెడ్డి వెల్లడించారు. మదనపల్లె స్పిన్నింగ్ మిల్స్ వర్కర్స్ యూనియన్ ఆద్వర్యంలో బుధవారం ప్రెస్‌క్లబ్‌లో సమావేశమై నూతన కమిటీ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ నందగోపాల్, వైస్ ప్రెసిడెంట్ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ గత నెల 26 న మదనపల్లె స్పిన్నింగ్ మిల్స్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగిందని ఈ సమావేశానికి 207 మంది సభ్యులు హాజరు కావడం జరిగిందని, ఈ సందర్భంగా పాత కమిటీ గత 10 సంవత్సరాలుగా ఎలాంటి సర్వసభ్య సమావేశాలు నిర్వహించలేదని, ఇష్టానుసార నిర్ణయాలు తీసుకుని కార్మికులకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఇందుకు కారణమైన పాత కమిటీ రద్దు చేస్తూ నూతన కమిటీ ఎన్నిక చేయడం జరిగిందని వివరించారు. కోర్టుల చుట్టూ తిరగడం వలన కార్మికులకు ఇప్పటికే చాలా నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాత కమిటీ వారు రికార్డులను అప్పగించాలని కోరారు.

కృత్రిమ కాలు క్యాంపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-మదనపల్లె : 25వ తేదీ కడప మరియు అన్నమయ్య జిల్లాలలో విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ కాలు ఏర్పాటు చేసే క్యాంపును నిర్వహిస్తున్నట్లు విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులు తెలిపారు. కడప కలెక్టర్ కార్యాలయం లోని డి-బ్లాక్ నందు, అలాగే అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం, రాయచోటి నందు ఈ క్యాంపు చేపడుతున్నామన్నారు. రెండు జిల్లాల్లో ఒకేసారి కాలు కొలతలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 20 రోజుల తరువాత రూ.51000/- విలువ గల ఆధునిక వెయిట్ లెస్ కృత్రిమ కాలు ఉచితంగా అమర్చబడునని తెలియజేశారు. అవసరమగు అర్హులైన వారు 9966445110, 8074623993 నెంబర్ల కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. క్యాంపు కు వచ్చేవారు ఆధార్ కార్డ్, రేషన్ కార్డు, మెడికల్ సర్టిఫికెట్ లను రెండు సెట్ల జిరాక్స్ కాపీలతో పాటు రెండు ఫొటోస్ తీసుకురావాలని తెలిపారు.

చదువుతోనే సమాజ మార్పు : ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : సామాజిక మార్పు విద్యతోనే సాధ్యమని, ప్రతి చిన్నారి చదువుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో బాల కార్మిక నిర్మూలన చర్యల్లో భాగంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేను బడికి పోతా అన్న కార్యక్రమంలో భాగంగా చిన్నారులు చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. బడికి రాని పిల్లల్లో స్ఫూర్తి నింపే దిశగా విద్యార్థినీ విద్యార్థులు చేస్తున్న విస్తృత ప్రయత్నాన్ని ప్రశాంతి రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమం ద్వారా బడికి రాని పిల్లలు కూడా బడిలో చేరతారని అన్నారు.బాల కార్మికవ్యవస్థ సమూలంగా నిర్మూలించాలంటే ప్రతి తల్లి, తండ్రి పిల్లలను తప్పని సరిగా బడికి పంపాలని కోరారు. పిల్లలు ఉండాల్సింది పనిలో కాదని, బడిలో ఉండాలని వ్యాఖ్యానించారు.చదువుతోనే బంగారుభవిష్యత్తుకు బాటలు వేయగలమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇనమడుగు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాస్టర్స్‌కు గౌరవవేతనాన్ని కొనసాగించాలి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : పాస్టర్స్ గౌరవ వేతనాన్ని కొనసాగించాలని పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు గడ్డం హనోక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పాస్టర్స్ అనేవారుదేశం,రాష్ట్రంబాగుండాలని ప్రార్థించేవారని అలాంటి వారి కోసం వున్న ఏకైక పథకం గౌరవ వేతనమేనని అన్నారు. గత ప్రభుత్వం గౌరవవేతనం ఇచ్చేదని తెలియజేశారు. ఈసందర్భంగా నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సేవకుల సంక్షేమం కోసం గౌరవవేతన పథకాన్ని కొనసాగించాలని కోరారు. అనంతరం భారతీయ క్రైస్తవ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కె ఎస్ రాజు, సదాశివరావు, ప్రధాన కార్యదర్శి ఏ రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జాషువా, కోశాధికారి కిషోర్ కుమార్, సహాయ కార్యదర్శులు శ్యామ్ ప్రసాద్, సుధీర్ బాబు, కార్యవర్గ సభ్యులు ఎనోష్, గిద్యోని తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలలో విద్యార్థుల నమోదు పెంచాలి: ఎంఈఓ

విశాలాంధ్ర-ఉదయగిరి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థుల నమోదు హాజరు శాతం పెంచాలని స్థానిక మండల విద్యాధికారి(1) షేక్ మస్తాన్ వలి పేర్కొన్నారు మండల పరిధిలోని అప్పసముద్రం చవటపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంగన్వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ విద్యార్థుల పఠన అభ్యసన సామర్థ్య నైపుణ్యాలను పరిశీలిస్తూ విద్యార్థులకు తెలిసిన విషయాల నుంచి తెలియని విషయాలకు సులభ రీతిలో ఉపాధ్యాయులు బోధించాలన్నారు. పాఠశాల మౌలిక వసతుల పురోగతి పనులను పరిశీలించి నిధులు ఉన్న పాఠశాలలో త్వరితగతిన పనులు పూర్తిచేయాలని, ఆర్వో ప్లాంట్ ప్రతిరోజు వినియోగంలో ఉండేలా చూడాలన్నారు .మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి ప్రతిరోజు మెనూ ప్రకారము రుచికరముగా వంట తయారు చేయాలని సూచించారు. నూతనంగా ప్రవేశించిన 1తరగతి విద్యార్థుల కొరకు 90 రోజుల కార్యక్రమాలను చేపట్టాలన్నారు. నేను బడికి పోతా 6-14 సం విద్యార్థుల నమోదు , విద్యా ప్రవేశం కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా రథోత్సవం

విశాలాంధ్ర-నెల్లూరు : విడవలూరు మండలం రామతీర్థం గ్రామంలో వెలసియున్న శ్రీ కామాక్షి దేవిసమేత శ్రీ రామ లింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం నాడు రథోత్సవం విశేష భక్త జన సంద్రోహం మధ్యన అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్ర మంలో పుష్పాలంకరణ, తెనాలి మ్యూజికల్ బ్యాండ్, తీన్మార్ డ్రమ్స్, స్పెషల్ డ్రోన్స్, గజ వాహన బొమ్మలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అదేవిధంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అన్నదానతీర్థ ప్రసాదాలను అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమం బన్ కాపుల సంఘం ఆధ్వర్యంలో జరిగింది.

కాకర్ల సురేష్ కలిసిన కలిగిరి మండల నాయకులు

విశాలాంధ్ర-కలిగిరి: వింజమూరు మండలంలోని బొమ్మరాజు చెరువు సమీపంలో ఉన్ననియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలిగిరి మండలానికి సంబంధించి ఎమ్మార్పిఎస్ నాయకులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారి వారి గ్రామాలలోని సమస్యలను వివరిం చారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు మరియు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ తరఫున తాను ఉదయగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలవడానికి ఎమ్మార్పీఎస్ నాయకులు చాలా కష్టపడి పార్టీకి పనిచేసి మెజారిటీతో గెలవడానికి చాలా కృషి చేశారని తెలియజేశారు. తదుపరి వారి సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోసాల కొండలరావు, నంది పోగు వెంగలరావు మాదిగ, కలిగిరి మండల అధ్యక్షులు, బొర్రా వెంగయ్య మాదిగ, కలిగిరి మండల అధ్యక్షులు, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దు మస్తాన్, గోసాల ఆశీర్వాదం, శ్రీరామ్ నెహెమ్యా, నాయకులు నంది పోగు మహేష్, తుమ్మూరి సుధీర్, మరియు కలిగిరి మండల ఎంఆర్పిఎస్ నాయకులు తదితరులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ని కలిసి వారి సమస్యలను తెలియజేయడం జరిగింది

డెంగ్యూ, డయేరియాపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సోమవరప్పాడు సచివాలయంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు హెడ్మాస్టర్ శేషగిరిరావు అధ్యక్షతన జాతీయ డెంగ్యూ, డయేరియా నివారణ కార్యక్రమాలపై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఎన్. హరిప్రసాద్ మాట్లాడుతూ ఇంటి ముందు,ఇంటి పరిసరాలలో వ్యర్థ పదార్థాలు నిల్వ ఉంచుకోకుండా అందులో వర్షపు నీరు గాని, వాడుక నీరు గాని నిల్వ లేకుండా చూసుకోవడం ద్వారా డెంగ్యూ దోమలు ఉత్పత్తి కాకుండా చూసుకోవాలని ఇందుకుగాను ప్రతి ఒక్కరు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ప్రభాకర్ రావు, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ సిహెచ్ఓ శివ, ఏ.యన్.మ్. ప్రసన్న,ఆశ లు పాల్గొన్నారు.

బోరు నీటిని పరిశీలించిన హెల్త్ అసిస్టెంట్

విశాలాంధ్ర -రాపూరు : రాపూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లోని బోర్ లోని నీరు తాగుటకు పనికి వస్తాయే రావో టెస్టులు నిర్వహించిన బిట్ వన్ హెల్త్ అసిస్టెంట్ కాంతమ్మ ఏఎన్ఎం లతో కలిసి పరీక్షించారు. ఈ సందర్భంగా కాంతమ్మ మాట్లాడుతూ రాపూరు పట్టణంలోఅన్ని బోర్లలోని నీటిని పరిశీలించామని, అన్ని బోర్లలో నీరు తాగుటకు బాగున్నాయని.హెల్త్ అసిస్టెంట్ కాంతమ్మ తెలియజేసారు.

అక్రమ డీజిల్ దుకాణాలపై కొరడా

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రంలోని జాతీయ రహదారి కేంద్రంగా గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్న అక్రమ డీజిల్ వ్యాపారాలపై మండల రెవెన్యూ సిబ్బంది తాసిల్దార్ అధ్యక్షతన దాడులు నిర్వహించారు ఈ సంద ర్భంగా పలు దుకాణాలపై దాడులు నిర్వహించి సుమారు 2000 లీటర్ల అక్రమ డీజిల్‌ను గుర్తించి వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఉలవపాడు తసిల్దార్ తెలిపారు. ఈ విషయం గత కొన్ని సంవత్సరాల నుండి పలు పత్రికలు ఉన్నతాధికారుల సైతం విన్నవించిన ఏమాత్రం పట్టినట్టు వివరించిన అధికారుల ఇప్పుడు ఒక్కసారిగా మెరుపు దాడులు చేసి అక్రమ డీజిల్ వ్యాపా రాలపై కొరడా జరిపించడంతో మండలంలో చర్చనీయాంసమైంది.

ఫారెస్టు కార్యాలయంలో చిత్రపటాల బహూకరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచన ప్రకారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల లో డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని కూడా ఉంచవలసిందిగా గుర్తు చేస్తూ ఫారెస్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్ అనుమతితో ఫారెస్ట్ ఆఫీసు నందు చిత్రపటాలని ఉంచడం జరిగింది. తమ రేంజ్‌లో ఏదైనా అవినీతి జరిగితే తమ దృష్టికి తీసుకురావా ల్సిందిగా అధికారులు తెలిపారు. జనసైనికుల కోరిక మన్నించి పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని కార్యాలయంలో ఉంచుకున్న అధికారులకు జనసేన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అటవీశాఖ అభివృద్ధి పదంలో నడవాలని జన సైనికులైన బ్రాహ్మణ యువకులచే ఆశీర్వాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ తో పాటు నగర కార్యదర్శి మహేష్యద్ర,వినయ్,మనోజ్,సూర్య, దుర్గ,సురేష్ ప్రశాంత్ గౌడ్ హేమచంద్రయాదవ్,మౌనిష్,వర,ఇషాక్, బన్నీ,చిన్నరాజా, శీను వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు చిత్రపటాల బహూకరణ

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడు లోని పలు ప్రభుత్వ కార్యాలయాలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలను తెలుగుదేశం మరియు జనసేన పార్టీ నాయకులు అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు అయ్యప్ప, మాభాష, చిలకా ప్రసాదు, నాగేశ్వరరావు తెలుగుదేశం నాయకులు డాక్టర్ కరీం బాపనపల్లి సుబ్రహ్మణ్యం బాపనపల్లి డాక్టర్ పవన్ కుమార్ శ్రీ ఆడియో ఆంజనేయులు తూనుగుంట్ల దివ్య నంద్ గుప్తా బడితల సాంబమూర్తి గిరి పలువురు పాల్గొన్నారు.

మానసిక దివ్యాంగులకు ఆహారం పంపిణీ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు కోవూరు రోడ్డు నందు ఉన్న స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల పాఠశాలలో ఎల్ఐసి ఏజెంట్, శ్వేత ఫోటో స్టూడియో యజమాని గోనుగుంట వేణు, శ్రీలక్ష్మీల పెళ్లిరోజు సందర్భంగా బుధవారం మానసిక దివ్యాంగులకు ఆహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆలిండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ మానసిక దివ్యాంగుల మధ్య పెళ్లిరోజు జరుపుకోవడం ఓ అదృష్టం అని అన్నారు. పుట్టినరోజులు పెళ్లి రోజుల సందర్భంగా ఇలాంటి దివ్యాంగులకు సేవ చేయటం ఎంతో పుణ్యమని అన్నారు. దివ్యాంగుల సేవ దైవ సేవతో సమానమని అన్నారు. ఈ కార్యక్రమంలో వేణు దంపతులు, వారి కుటుంబ సభ్యులు, గోనుగుంట చంద్ర, మున్నలూరు సుబ్బారావు పాల్గొన్నారు.

తిరుపతిలో షాడో ఎమ్మెల్యే

- జిల్లా కార్యదర్శి పి.మురళి

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి ఎమ్మెల్యే ఎవరు? ఆరణి శ్రీనివాసులు కదా! తిరుపతి కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ పక్కన కుర్చీలో కూర్చుని అధికారులు ఎలా పనిచేయాలో చెబుతున్న షాడో ఎమ్మెల్యే ఆరణి శివకుమార్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి అన్నారు. స్థానికులకు కాకుండా బయట వాళ్లకు అధికార పట్టం కట్టినందుకు ఇలాంటి షాడో ఎమ్మెల్యేలు దండిగా పుట్టుకొస్తున్న విషయం తిరుపతి నగర ప్రజలు గమనించాలని ఆయన తెలియజేశారు. జనసేన నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన ఆరణి శ్రీనివాసులుకు అన్న కుమారుడు ఆరణి శివకుమార్. ఎమ్మెల్యే గారు ఎంత బిజీగా ఉన్నారో ఏమో గానీ ఆయన తరపున అధికారుల బదిలీలు మొదలు.. సమీక్షల వరకు అన్నీ శివకుమార్ కానిచ్చేస్తున్నారు. అసలు తానే ఎమ్మెల్యే అయినట్లుగా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ అదితి సింగ్ పక్కన కుర్చీలో దర్జాగా కూర్చుని అధికారులు ఎలా పనిచేయాలో దిశానిర్దేశం చేస్తున్నారు. వీడియో గ్రీవెన్స్‌డే సందర్భంగా సోమవారం కమిషనర్‌ను కలిసిన ఆయన పనిలో పనిగా అటెండరు మొదలు కమిషనర్ దాకా అందరూ మంచిగా పనిచేసి ఎమ్మెల్యేకి మంచి పేరు తేవాలని ఉపదేశించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఐఏఎస్ అధికారి అయిన కమిషనర్ కూడా ఈ షాడో ఎమ్మెల్యే ఉపన్యాసాన్ని బుద్ధిగా తల ఊపుతూ వినడం మరో విచిత్రం అనిపిస్తుంది. ఎంతో ప్రతిష్టాత్మకమైన తిరుపతి నగరానికి ఇలా బయట వాళ్ళు వచ్చి ఎవరికి తోచింది వాళ్ళు చేసుకుంటూ వెళితే తిరుపతి పవిత్రతను అదే విధంగా వ్యవస్థలను కాపాడేది ఎవరని ఆయన ప్రశ్నించారు. ఐఏఎస్ అధికారులుగా ఉండి కూడా ఇటువంటి వాటిని ప్రోత్సహిస్తున్నందుకు ప్రభుత్వం తక్షణమే ఇటువంటి అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాళ్ల పార్టీ అధినేత ప్రతిరోజు సమీక్ష సమావేశాలు నిర్వహించి ఎక్కడ ఏ డిపార్టుమెంట్‌లో పొరపాట్లు జరిగాయో వెంటనే తెలియజేయాలని అధికారులకు సూచిస్తుంటే.... ఆ పార్టీ అధినేత కంటే అరణీ శ్రీనివాసులు అంత బిజీగా ఉన్నారా....? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి ఈ నెల రోజుల వ్యవధిలో ఏ సమస్య పైన అయినా స్పందించి ఉంటే పత్రికా ప్రకటనల ద్వారా తెలియజేయాలన్నారు. శాలవాలు కప్పుకొని బొకేలు తీసుకునే కార్యక్రమాలు ఇకనైనా నిలుపుదల చేసి ప్రజా సమస్యల తెలుసుకొని ఆ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పి.మురళి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

శ్రీసిటీని సందర్శించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు

విశాలాంధ్ర- సత్యవేడు: శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు, ఐఆర్ఎస్ అధికారులు గోరసే ప్రసాద్ దత్తాత్రయ, కంచన్ రామ్ మీనా బుధవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వారికి సాదర స్వాగతం పలికి పారిశ్రామిక నగరం ప్రగతి, ప్రత్యేకతలతో పాటు శ్రీసిటీ 'మేక్-ఇన్-ఇండియా' స్ఫూర్తికి ఎలా అద్దం పడుతున్నది, భారీ ఉపాధి అవకాశాల సృష్టితో పాటు ఈ ప్రాంతం యొక్క ఆర్థిక అభివృద్ధికి ఎలా దోహదపడుతోందో వివరించారు. శ్రీసిటీ వ్యాపార అనుకూల వాతావరణం, మౌళిక సదుపాయాల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పచ్చని వాతావరణంతో పారిశ్రామిక హబ్ ఏర్పాటుకు జరిగిన కృషిని ప్రశం సించారు. ఇక్కడ పలు ప్రతిష్టాత్మక బ్రాండ్‌ల ఉనికిని అభినందిస్తూ, భవిష్యత్తులో భారతదేశ పారిశ్రామిక ప్రగతిలో శ్రీసిటీ ముందుంజలో ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తంచేశారు.

తిరుపతి పరిశుభ్రతకు ప్రాధాన్యమిద్దాం : కమిషనర్

విశాలాంధ్ర- తిరుపతి: తిరుపతి నగరంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత మివ్వాలని, పరిసరాలు, కాలువలు, రహదారులు శుభ్రంగా వుంచుకునేలా ప్రజలకు అవగాహన కల్పిస్తూ మనమందరం కృషి చేద్దామని మునిసిపల్ కార్పొరేషన్ పారిశుధ్య, ఇంజనీరింగ్ సిబ్బందికి సూచనలు చేసారు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ తిరుపతి నగరంలోని భవానీ నగర్, రైల్వే కాలనీ, సుంద రయ్య నగర్, సప్తగిరి నగర్, యశోధ నగర్, మధురా నగర్, ఖాధీ కాలనీ, కేటి రోడ్ ప్రాంతాల్లో బుధవారం ఉదయం కమిషనర్ పర్యటించారు. సామవాయి మార్గంలో స్వీపింగ్ మిషన్ల పనితీరును పరిశీలించి తగు సూచనలు జారీ చేస్తూ స్వీపింగ్ పనులను పూర్తి స్థాయిలో అనుకున్న మేరకు పూర్తి చేసేలా సిబ్బంది పనితీరు వుండాలన్నారు. బ్లిస్ ప్రక్కన మురుగునీరు లీక్ అవుతున్న విషయాన్ని పరిశీలించి, మరమ్మత్తులు వెంటనే చేయాలని, రేణిగుంట రోడ్డు ప్రాంతాల్లో రహదారిపై డ్రైనేజి పైప్ దెబ్బతినడంతో ఆ పరిసరాలు మురుగునీటితో కనిపించడంతో తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసారు. ఉప్పంగి హరిజన వాడ, భవాని నగర్ ప్రాంతాల్లో డ్రైనేజి మూతలను తీయించి మురుగు నీరు సక్రమంగా పారుతున్నదా అని కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ అదితిసింగ్ అధికారులకు సూచనలు ఇస్తూ తిరుపతిని అన్ని విధాలా తీర్చిదిద్దాలని, ముఖ్యంగా పారిశుధ్యాని ప్రాధాన్యత ఇవ్వాలని, డ్రైనేజి మరమ్మత్తులను, కాలువల్లో సీల్ట్ తీయించే ప్రక్రియ నిరంతరం చేపట్టాలని, త్రాగునీటి పైప్ లైన్లలో మురుగు నీరు కలవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డయేరియా, మలేరియా, డెంగీ ప్రభలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, బ్లీచింగ్ చల్లించడం, క్లోరినేషన్ ప్రక్రియలో జాగ్రత్తలు తీసుకొని పనులు చేపట్టడం చేయాలని, అదేవిధంగా మురికి నీరు సాఫీగా వెల్లేందుకు నిరంతరం పర్యవేక్షిస్తూ కాలువలపై ఆక్రమణలు తొలగించాలని, తిరుపతి పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితిసింగ్ ఐఏఎస్ ప్రజలను ద్దేశించి విజ్ఞప్తిచేసారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫిసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామిరెడ్డి, డిఈ శ్రావణి, శానిటరి సూపర్ వైజర్లు చెంచెయ్య, సుమతి పాల్గొన్నారు.

అవాస్తవాలను నమ్మొద్దు

భక్తులకు టిటిడి విజ్ఞప్తి

విశాలాంధ్ర - తిరుమల : తిరుమల శ్రీవారికి నివేదించే అన్నప్రసాదాలు సేంద్రియ బియ్యం వాడకాన్ని నిలిపివేసి గతంలో వినియోగించే బియ్యాన్ని వాడాలని టీటీడీ నిర్ణయించిందని, అదేవిధంగా అన్నప్రసాదాల దిట్టంకూడా పెంచాలని టీటీడీ నిర్ణయించిందని సోషల్ మీడియాలో ఒక వార్త వైరల్ అవుతున్నది ఇది పూర్తిగా అసత్యం.టీటీడీ ఈవో జె శ్యామల రావు మొన్న అర్చక స్వాములతో, ఆలయ అధికారులతో సమావేశమై స్వామివారికి నివేదించే అన్న ప్రసాదాల గురించి, వాటి దిట్టం గురించి సుదీర్ఘంగా చర్చించారు. అంతేతప్ప వీటిపై ఎటువంటి నిర్ణయము తీసు కోలేదు.అయితే కొంతమంది సోషల్ మీడియాలో శ్రీవారి ఆలయంలో అన్నప్రసా దాలు తయారీలో మార్పులు చేశారంటూ, దిట్టం పెంచినట్టుపుకార్లుసృష్టిస్తున్నారు. ఇది పూర్తిగా అవాస్తవం. ఇటువంటి అవాస్తవ వార్తలు నమ్మవద్దనిభక్తులకువిజ్ఞప్తిచేయడమైనది.

గంజాయి నిర్మూలనకు...

జిల్లా పోలీసుల ప్రత్యేక కార్యాచరణ అమలు

మత్తు పదార్థాలు, నిషేధిత వస్తువుల అక్రమ రవాణా చట్ట విరుద్ధం

విశాలాంధ్ర -తిరుపతి: జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్సల్ సర్వీస్, లగేజ్ ట్రాన్స్పోర్ట్, కొరియర్ సర్వీస్ ఆఫీసులను ముమ్మరంగా తనిఖీలు చేసిన జిల్లా స్పెషల్ పార్టీ పోలీసుల ఫలితంగా సుమారు 16 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, నిషేధిత వస్తువులు అక్రమ రవాణా పూర్తిగా చట్ట విరుద్ధమని ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకొని ఎక్కడికక్కడ కట్టడి చేయాలని జిల్లా పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఇదివరకే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఉన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శాంతి భద్రతల అదనపు ఎస్పీ కులశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులతో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా రైడ్ లను నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా బుధవారం నాడు జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్సెల్ సర్వీస్, లగేజ్ ట్రాన్స్పోర్ట్, కొరియర్ సర్వీస్ ఆఫీసులను ఉమ్మరంగా తనిఖీలు చేశారు.తిరుపతి నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ కొరియర్ సర్వీసులు, రైల్వే స్టేషన్ పార్సెల్ సర్వీసులు, నవత, భారత్ మోటర్ పార్సల్ సర్వీసు, పలు కొరియర్ సర్వీసుల స్టాక్ పాయింట్లు, రేణిగుంట వద్ద గల స్టాక్ పాయింట్స్, నవత, భారత్ మోటర్ పార్సెల్ సర్వీసులను తనిఖీ చేశారు. అనుమానిత పార్సిల్ లను, కొరియర్లను పరిశీలించారు.ఫలితంగా అక్రమంగా తరలిస్తున్న సుమారు 16 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బి డిఎస్పి వెంకటాద్రి, గాజుల మండలం సిఐ సుబ్బరాయుడు మరియు జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

వేణుగోపాల స్వామి ప్రతిష్టాపనకు చిక్కుముడి

- దురాక్రమణ భూములను స్వాధీన పరచుకున్నాకే అంటున్న గ్రామస్తులు
- ఆలయ ప్రాంగణంలోకి దారి ఏర్పాటు చేయాలని వినతి

విశాలాంధ్ర - చిత్తూరు : పట్టణంలోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయం నూతన ప్రతిష్టాపనకు పలు రకాల చిక్కుముళ్ళు ఎదురవుతున్నాయి శతాబ్దాల చరిత్ర ఉన్న వేణుగోపాల స్వామి ఆలయాన్ని దాదాపు రూ 3 కోట్లతో పునర్ నిర్మించారు అయితే గుడిని గోపురాన్ని వేరు చేస్తూ ఏర్పాటు చేశారు దీనితో చిక్కుముడి మొదలైంది గుడిని గోపురాన్ని వేరు చేయడం వల్ల పలు అనర్థాలకు దారితీస్తుందని గ్రామస్తులు వినాయక యువజన సంఘం సభ్యులు తీవ్ర ఆరోపణలు చేస్తూ గ్రూప్ టెంపుల్ ఈవో కమలాకర్ ను నిలదీశారు తొలుత ఆయన ఆలయ ప్రతిష్టాపనకు గ్రామస్థులు పిలిపించి సహకరించాలని కోరారు అయితే గోపురాన్ని ప్రహరీ గోడకు ఆవలి

వైపు నిర్మించడం వల్ల ఆచార్య వ్యవహారాలతో ఆలయ ప్రతిష్టకు భంగం వాటిల్లుతుందని గ్రామస్తులు ఆయనతో వాగ్వాదానికి దిగారు గుడి చుట్టూ ఉన్న దురాక్రమణం తొలగించి దారి ఏర్పాటు చేయాలని అదేవిధంగా మాన్యం భూములను పరిరక్షించాలని వారు యువ కమలాకర్ ను కోరారు సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన స్థానికులకు వివరించారు ఆలయ గేట్లకు తాళాలు వేసి స్వాధీనపరుచుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వినాయక యువజన సంఘం సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాలో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

తిరుపతి సిటి, వడమాలపేట, నగరి, నాగలాపురం, గూడూరు, దక్కిలి,
రామచంద్రాపురం, పులిచెర్ల, రొంపిచెర్ల, ఎర్రావారిపాలెం, సదుం, యాదమరి,
బంగారుపాలెం, ఐరాల, పూతలపట్టు, శాంతిపురం, గుడుపల్లె

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 9490952134